క్లుప్తంగా

గ్రంథాలయాలతో విజ్ఞానం


ఉలవపాడులో ఆటల పోటీల్లో విద్యార్థులు

ఉలవపాడు: విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో మాట్లాడారు. క్యారమ్స్, చెస్ ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామ తెలిపారు.

జీవనోపాధులు పెంచుకోండి

గుడ్లూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల లబ్ధితో పొదుపు సంఘాల మహిళలు తమ జీవనోపాధులను పెంచుకోవాలని వైఎస్సార్ కేపీ కందుకూరు ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎంపీడీఓ రాజశేఖర రావు అన్నారు. స్థానిక స్త్రీ శక్తి కార్యాలయంలో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఏపీఎం అశోక్, గృహని ర్మాణశాఖ ఏఈ వెంకటేశ్వర్లు, సీసీలు మాల్యాద్రి, జిలాని, ఇందిరమ్మ, సమాఖ్య ప్రధాన కార్యదర్శి మస్తాన్‌బీ, కోశాధికారి రేవతి, వీఓఏలు పాల్గొన్నారు.

నా భూమి.. నాదేశం ర్యాలీ

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులో శుక్రవారం నాభూమి, నాదేశం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీపీ పాఠశాల నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన నిర్వహించారు.

ఏపీజీబీ ఖాతాదారులకు అత్యుత్తమ సేవలు

సింగరాయకొండ: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని స్థానిక బ్రాంచి మేనేజర్ జె.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని పాకల గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం రాత్రి ఏపీజీబీ బ్యాంకు, నాబార్డ్ సంయుక్తంగా ఆర్థిక అక్షరాస్యత, సాంకేతికతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బ్యాంకు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, డిపాజిట్ల పథకం ద్వారా లభిస్తున్న వడ్డీ, సీనియర్ సిటిజన్స్‌కు అందిస్తున్న పథకాలను వివరించారు. ఎంఎంఎస్ఆర్ కళాజాత బృందం జోసెఫ్ ఆధ్వర్యంలో బ్యాంకు పథకాల గురించి తెలియజేశారు.


కందుకూరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి


కనిగిరి: మందులు పంపిణీ చేస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

పేదల ఆరోగ్యమే సీఎంకు ముఖ్యం

కందుకూరు : ప్రతి పేద కుటుంబానికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెరుగైన చికిత్స అవసరమైన వారిని గుర్తించి పెద్ద హాస్పిటల్స్‌కు ఆరోగ్యశ్రీ పథకం కింద రిఫర్ చేస్తామని వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా ప్రజల ముంగిటకు వైద్యసేవలు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ మనోహర్ పాల్గొన్నారు.

వలేటివారిపాలెం: పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్య భద్రతకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఓ వరమని జెడ్పీటీసీ ఇంటూరి భారతి అన్నారు. వలేటివారిపాలెం మండలంలోని అత్తంటివారిపాలెం గ్రామంలో ఆయా గ్రామ సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ అధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ రఫీక్ అహ్మద్, తహసీల్దార్ సుందరమ్మ, డాక్టర్‌లు మురళీకృష్ణ రెడ్డి, శ్రీనివాసరావు, రోహిణి, ఎంపీపీ మౌనిక, కొల్లూరి గోవిందయ్య, కంచెర్ల కోటయ్య, తోకల నరసింగరావు, మద్దాలి రామరావు పాల్గొన్నారు.

ఉలవపాడు: ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే ప్రభుత్వ ధ్యేయం అని ఎంపీడీఓ చెంచమ్మ అన్నారు. శుక్రవారం ఉలవపాడులో వైద్యశిబిరం పరిశీలించారు. ఎంపీపీ మస్తానమ్మ, వైస్ ఎంపీపీ ఫజుల్,


కందుకూరు : స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

ఎంఈఓ ప్రసాదరావు, రమణయ్య, ఖాదర్ బాషా, బ్రహ్మయ్య, సర్పంచ్ నాగలక్ష్మి, కార్యదర్శి విజయమ్మ, భీమయ్య, పోతురాజు, కోటిలింగం పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఇంటా ఆరోగ్య ధీమా నెలకొందని ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. రావిగుంటపల్లెలో శుక్రవారం ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం సర్పంచ్ పైడాల భారతి, పీఎస్ క్రిష్టమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈవోఆర్డీ శ్రీనివాసరావు, నాయబ్ రసూల్, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, జె.గోవిందయ్య, రాగిపిండి వెంకట భాగ్యలక్ష్మి, బాల అంకిరెడ్డి, పోలంరెడ్డి రమణారెడ్డి, దాసరి సత్యం, ఇండ్లా రామక్రిష్ణ, బాలిబోయిన పిచ్చయ్య, మాదాల నాగేశ్వరరావు, తుపాకుల నాగార్జున, రాగిపిండి సత్యం, యస్.నరేంద్ర, పి.అంబిరెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఉన్నత లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకంను అమలు చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో గల 7వ సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కౌన్సిలర్ శ్రీ రాం సతీష్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, డాక్టర్లు ప్రియార్షనంద, ఫణికుమార్, సూపర్ వైజర్ రజియాబీ, టీఎంసీ రఘు, దాసరి మురళి పాల్గొన్నారు.


కనిగిరి: మాట్లాడుతున్న ఎంపీపీ దంతులూరి ప్రకాశం

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత

సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి అన్నారు. చల్లగిరిగిల్ల సచివాలయంలో సర్పంచ్ విమలమూడి స్వర్ణ కుమార్, ఎంపీటీసీ అల్లుగురవమ్మ, కార్యదర్శి అరవిందమ్మ, మాజీ ఎంపీటీసీ గుడుగులూరి ఆదిరెడ్డి, వెంకట సుబ్బయ్య,చిన్న ఆదిరెడ్డి, మిట్టా రమేష్‌రెడ్డి, పోలక సిద్దారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎంవీ భాస్కర్, శ్రీను, బాలుడు, జిలాని, రమణమ్మ, కళ్యాణి పాల్గొన్నారు.


వలేటివారిపాలెం: పరీక్షిస్తున్న డాక్టర్ రోహిణి


ఉలవపాడు: సురక్ష వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ


రావిగుంటపల్లెలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న హుసేన్‌రెడ్డి, ఎంపీడీవో, డాక్టర్

ప్రజల ఆరోగ్యానికి భరోసా


కారుమంచిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వరికూటి అశోక్‌బాబు

● వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు

టంగుటూరు: ప్రజల ఆరోగ్యానికి భరోసానిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలంలోని కారుమంచి సచివాలయ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరానికి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో జగనన్న వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. వైద్యులు 409 మందిని వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సీడీపీఓ మల్లీశ్వరి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార సాల్ట్‌ను వరికూటి పరిశీలించి, గర్భిణులకు పోషకాహారం అందించారు. కార్యక్రమంలో తహసీద్దార్ సంజీవరావు, వెఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, సర్పంచి మన్నం శ్రీనివాస్, ఆనం సత్యనారాయణ రెడ్డి, వైద్యులు బాలాజీ ఆశోక్, హెచ్వో మాతయ్య, ఏఎనఎంలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

■ **సింగరాయకొండ:** పేదల ఆరోగ్యానికి రక్షా కవచంలా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉందని వరికూటి అశోక్‌బాబు అన్నారు. శానంపూడి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 7 వేల మంది చికిత్స పొందారని వివరించారు.


శానంపూడిలో జగనన్న ఆరోగ్య సురక్షకు హాజరైన ప్రజలు

శానంపూడిలో 540 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు తెలిపారు. డాక్టర్ వంశీధర్, స్పెషలిస్టులు రవి, సంపూర్ణమ్మ, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సర్పంచ్ బల్లికూర బ్రహ్మయ్య, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు పాల్గొన్నారు.

■ **కొండపి(సింగరాయకొండ):** కొండపి మండలం నెన్నూరుపాడు వైద్య శిబిరంలో 305 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించినట్లు పెట్లూరు పీహెచ్‌సీ డాక్టర్ పి.అనూష తెలిపారు. శిబిరాన్ని డీపీఎంఓ డాక్టర్ వాణిశ్రీ, డీవైఎంహెచ్ఓ మాధవీలత పరిశీలించారు.

■ **జరుగుమల్లి:** పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ కె.జలజాక్షి పేర్కొన్నారు. మండలంలోని పచ్చవ సచివాలయ ఆవరణలో వైద్య శిబిరాన్ని ఎంపీడీఓ ప్రారంభించారు. ఐసీడీఎస్ పౌష్టికాహార స్టాల్లో వంటకాలను అధికారులు రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. 668 మందికి రోగులకు వైద్య పరిక్షలు నిర్వహించి మందులు, పలువురికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. డీటీ అరుణ, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, సర్పంచి కొండాబత్తిన కృష్ణయ్య, ఎంపీటీసీ తాటికొండ మల్లీశ్వరి, డీడీఓ పోకూరి అశోక్‌కుమార్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


కొండపి : నెన్నూరుపాడులో జిల్లా అధికారులు వాణిశ్రీ, మాధవీలత


పచ్చవలో కళ్లజోడు పంపిణీ చేసున్న కృష్ణయ్య


వల్లూరులో సరస్వతీదేవిగా వల్లూరమ్మ


కె.బిట్రగుంటలో సరస్వతిదేవిగా..


సింగరాయకొండలో సరస్వతీదేవిగా


సీఎస్‌పురంలో సరస్వతి దేవిగా..


భైరవకోనలో శాకంబరిగా..


కందుకూరు: సరస్వతి అవతారంలో అంకమ్మ


పీసీపల్లి: ధనలక్ష్మీ అవతారంలో


కందుకూరులో అమ్మవారు..

ఘనంగా నవరాత్రులు


పొందూరులో సరస్వతీదేవిగా..


దొంతులమ్మ గుడిలో ప్రత్యేక పూజలు


పామూరులో గజలక్ష్మి అలంకారంలో వాసవీమాత మూల విగ్రహమూర్తి

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన భైరవకోనలో దసరా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా శుక్రవారం ఆరవనాడు శ్రీత్రిముఖ దుర్గాదేవి అమ్మవారు శ్రీశాకంబరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సిద్దు వెంకటరెడ్డి, కమ్మనేని వెంకటేశ్వర్లు, ఎ.రమణయ్య, భక్తులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో జరిగిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలు ఆలయాల్లో పూజలు జరిగాయి. మూలా నక్షత్రం సందర్భంగా స్థానిక దొంతులమ్మ గుడిలో వేద పండితులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు.

కందుకూరు: పలు ఆలయాల్లో అమ్మవారు శుక్రవారం సరస్వతీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లలితా సహస్రనామ పారాయణం చేశారు.

పీసీపల్లి: పెదయిర్లపాడులో వెలసిన శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ధనలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సరస్వతీదేవిగా వల్లూరమ్మ

టంగుటూరు: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ ఆలయంలో అమ్మవారు ఆరో రోజు శుక్రవారం సరస్వతిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్ ఏర్పాట్లు చేశారు. పొందూరులో అమ్మవారు సరస్వతిదేవిగా, జమ్ములపాలెం, టంగుటూరు గ్రామాల్లో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

■ **జరుగుమల్లి:** మండల పరిధిలోని కె.బిట్రగుంట దత్తసాయి మందిరంలో దుర్గాదేవి అమ్మవారు సరస్వతి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ పంపిణీ చేశారు. జరుగుమల్లి తూర్పుపాలెంలోని నాగార్పమ్మ తల్లి సరస్వతి అలంకరణలో, కామేపల్లిలోని పోలేరమ్మ సరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. అభిషేకాలు, అష్టోత్తర నామావళి అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పలకలను ఈఓ రావెళ్ల శివశంకర్ పంపిణీ చేశారు.

■ **సింగరాయకొండ:** స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టు మహాలక్ష్మమ్మ దేవస్థానంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

నాణ్యమైన పొగ నారు నాటండి


మొగిలిచర్లలో మాట్లాడుతున్న పొగాకుబోర్డు అధికారులు

లింగసముద్రం: రైతులు నాణ్యమైన పొగనారును నాటుకోవాలని కందుకూరు వేలం నిర్వహణాధికారి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మొగిలిచర్ల శిక్షణ సదస్సు నిర్వహించారు. బోర్డువారు సిఫారసు చేసిన పురుగు మందులనే వాడాలని సూచించారు. ప్రత్యామ్నాయంగా శనగ, మినుము, మిరప, కంది పంటలను వేసుకోవచ్చని తెలిపారు. పోలిశెట్టి సోమరాజు కంపెనీ మేనేజర్ రామాంజనేయులు, బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న వేలం నిర్వహణాధికారి

ప్రతి రైతు మొక్కలు నాటాలి

కందుకూరు: ప్రతి పొగాకు రైతు కచ్చితంగా మొక్కలు నాటాలని రెండో వేలం కేంద్రం నిర్వహణాధికారి కె. రాజగోపాల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక వేలం కేంద్రంలో రైతులకు ఆయన మొక్కలు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని చెప్పారు. రైతులు మొక్కలు నాటడం వల్ల బ్యారన్‌లకు అవసరమైన కలప సమస్య కూడా నివారించవచ్చునని చెప్పారు.

దేవస్థాన భూముల్లో నిర్మాణాలు తొలగించాలి

పామూరు: దేవస్థాన భూముల్లో వేసిన లేఅవుట్‌లను తక్షణం వారే తొలగించాలని అదేవిధంగా ఆలయ స్థలాల్లో నిర్మించిన కాంప్లెక్స్‌లను తక్షణం ఖాళీ చేయాలని దేవాదాయ శాఖ ఏసీ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పామూరు పరిసర ప్రాంతాల్లోని 322/11, 382/3, 380/1 సర్వేనంబర్ల భూములను, స్థలాలను, కాంప్లెక్స్ నిర్మాణాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా సర్వే నంబర్లలోని భూములు, స్థలాలు మదన వేణుగోపాలస్వామి, వల్లీభుజంగేశ్వర స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలకు చెందినవన్నారు. వాటిని కొని మోసపోవద్దని తెలియజేశారు. వాటిని ఖాళీచేయాలని కోరుతూ నోటీసులు ఇవ్వాలని ఈవో నర్రా నారాయణరెడ్డికి సూచించారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పశుపులేటి రఘురాం ఉన్నారు.


భూముల వివరాలను పరిశీలిస్తున్న ఎండోమెంట్ ఏసీ శ్రీనివాసరెడ్డి

శరవేగంగా అభివృద్ధి పనులు

హనుమంతునిపాడు: మండలంలోని కనిగిరి కంభవ రహదారి వేములపాడు ఘాట్ రోడ్డు నుంచి కనిగిరి వరుకు ఉన్న రోడ్డు బ్రిడ్జి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కందుకూరు నుంచి వేములపాడు ఘాట్ వరకు రూ. 2.2 కోట్లతో పనులు జరుగుతున్నాయి. కందుకూరు నుంచి కనిగిరి వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి కావచ్చాయి. వేములపాడు వద్ద ఏనుగ మంద వాగు, హనుమంతునిపాడు- మొరవారిపల్లి మధ్యలో ఉన్న ఎర్రవాగు వంతెన పనులు జరుగుతున్నాయి. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఏనుగ మంద వాగు బ్రిడ్జి పనులు